# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే దొంతిలి మాధవ రెడ్డి



చెన్నరావుపేట, ఏప్రిల్. 10, (వుదయం ప్రతినిధి): చెన్నారవు పేట మండల జల్లి గ్రామానికి చెందిన సూదిని చంద్రా రెడ్డి ఈ రోజు గుండె పోటు తో మరణించగా విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వారి స్వ గృహానికి చేరుకొని మృతదేహానికి పూలమాల వేసి నివాళు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.... ఈ కార్యక్రమంలో వీరి వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ నాయక్, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి వెంకట్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేన రమేష్, మాజీ ఎంపీటీసీ బిళ్ళ ఇంద్రసేన రెడ్డి, చెన్నారెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రూపిక శ్రవణ్ కుమార్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బాలు నాయక్, కనకమల్లు, అంబాల రవి, సుమన్, నర్సయ్య, నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ సీఎం...

- జగిత్యాలకు విచ్చేసిన బిఆర్ఎస్ అధినేత మాజీ సీఎం కెసిఆర్



జగిత్యాల ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి)జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తండ్రి సీనియర్ న్యాయవాది హనుమంత రావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ కుటుంబ సభ్యులను బుధవారం మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పరామర్శించి ఆయన చిత్రపటానికి పులమాల వేసి నివాళులర్పించారు నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి తోపాటు మాజీ మంత్రులు హరీష్ రావు వేముల ప్రశాంత్ రెడ్డి ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత తదితరులు పాల్గొన్నారు కాగా సీనియర్ న్యాయవాది హనుమంతరావు కుటుంబ సభ్యులను రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు ఎమ్మెల్సీలు భాను ప్రసాద్ రావు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్



చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాజీ చైర్మన్లు పలువురు ముఖ్య నాయకులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

# పక్కా ప్రణాళికతో త్రాగు నీటి సరఫరా చేపట్టాలి......

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి
- త్రాగునీటి సరఫరా ఇబ్బందులను సత్వరమే పరిష్కరించాలి..
- నాణ్యమైన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో మద్దతు ధరపై కోనుగోలు..
 పాఠశాలలో మౌళిక వసతుల పనులు పూర్తి చేయాలి...
- ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో వడ దెబ్బల నియంత్రణ చర్యలు చేపట్టాలి...
- త్రాగునీటి సరఫరా ధాన్యం కొనుగోలు పాఠశాలల్లో మౌళిక వసతుల ఏర్పాటుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

జగిత్యాల ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి) పక్కా ప్రణాళికతో త్రాగునీటి సరఫరా చేపట్టాలనీ ప్రజలకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశించారు బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి వేసవిలో త్రాగునీటి సరఫరా ప్రణాళిక ధాన్యం కొనుగోలు పాఠశాలల్లో మౌళిక వసతుల ఏర్పాటుపై వడదెబ్బ తగలకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు ఈసందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ వేసవికాలం పూర్తి చేసుకొని వర్షాలు పడే వరకు త్రాగునీటి సరఫరా అంశంపై అప్రమత్తంగా ఉండాలని క్షేత్ర స్థాయిలో త్రాగునీటి సరఫరాలో వచ్చే ఇబ్బందులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియాలలో త్రాగునీటి సరఫరాకు సంబంధించి జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళిక నీటి సరఫరాలో ఎదురవుతున్న సమస్యలు వాటిని పరిష్కరించేందుకు తీసుకుంటున్న చర్యలు నీటి పునరుద్ధరణ వివరాలు తెలియజేయాలన్నారు త్రాగునీటి సంబంధించి ప్రజలు ఎక్కడ ఆందోళనలు చేయాల్సిన అవసరం లేకుండా చూసుకోవాలని సీఎస్ తెలిపారు వేసవి కాలంలో త్రాగునీటి సరఫరాకు సంబంధించి అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసి సన్నద్ధంగా ఉండాలని ఇటీవల సామాజిక మాధ్యమాల్లో వార్తా పత్రికలలో త్రాగునీటి సరఫరా ఇబ్బందుల గురించి వచ్చిన అంశాలను వాటికి గల కారణాలు ఆ సమస్యలను పరిష్కరించిన తీరు వివరాలను సీఎస్ అడిగి తెలుసుకున్నారు ప్రతి జిల్లాలో త్రాగునీటి సరఫరాకు సంబంధించి సమస్యల పరిష్కారానికి ప్రత్యేకమైన కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని క్షేత్ర స్థాయిలో వచ్చే ఇబ్బందులను పరిష్కరించేందుకు అవసరమైన బృందాలను ఏర్పాటు చేయాలని త్రాగునీటి సరఫరాకు సంబంధించి క్షేత్రస్థాయి నుంచి రెగ్యులర్ ఫీడ్ బ్యాక్ తీసుకోవాలన్నారు పట్టణాలలో ఏర్పడిన నూతన కాలనీలు టెయిల్ ఎండ్ ప్రాంతాలు త్రాగునీటి సరఫరా పై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని పట్టణాలలో గ్రామాలలో త్రాగునీటి సరఫరా ఇబ్బందులు ఉన్న ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని సిఎస్ పేర్కొన్నారు రానున్న రెండు నెలల పాటు క్షేత్రస్థాయిలో త్రాగునీటి సరఫరాలో ఉత్పన్నమయ్యే సమస్యలను వెంటనే గుర్తించి వాటిని సత్వరం పరిష్కారం అయ్యే విధంగా చూడాలని త్రాగునీటి సరఫరాను ప్రతిరోజు పర్యవేక్షించాలని సీఎస్ పేర్కొన్నారు వానాకాలం 2023-24 కు సంబంధించి సీఎంఆర్ రా రైస్ డెలివరీ వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని భారత ఆహార సంస్థ నిర్దేశించిన సమయానికి రైస్ డెలివరీ చేసే విధంగా ప్రతి జిల్లాలో రైస్ మిల్లుల పని తీరును ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని ప్రతిరోజు రైస్ మిల్లులు పూర్తి స్థాయి సామర్థ్యంతో నడిచేలా చూడాలని సిఎంఆర్ రా రైస్ డెలివరీ పై కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాల్సి ఉంటుందని సిఎస్ పేర్కొన్నారు యాసంగి ధాన్యం కొనుగోలు అంశాన్ని పకడ్బందీగా నిర్వహించాలని నాణ్యమైన ధాన్యాన్ని చివరి గింజ వరకు మద్దతు ధర పై పూర్తి స్థాయిలో కొనుగోలు చేయడం జరుగుతుందని ధాన్యం కొనుగోలు అంశంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే త్వరితగతిన సంబంధిత రైతుకు చెల్లింపులు జరిగేలా చూడాలన్నారు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలకు కనీస మౌలిక సదుపాయాల ఏర్పాటు పనులు సకాలంలో పూర్తి చేయాలన్నారు త్రాగునీటి సౌకర్యం నిరుపయోగంగా ఉన్న టాయిలెట్లను ఉపయోగంలోకి తీసుకుని రావడం అదనపు టాయిలెట్ల నిర్మాణం తరగతి గదుల మైనర్ మేజర్ మరమ్మత్తులు



తరగతి గదులకు విద్యుత్ సౌకర్యం కల్పన వంటి పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు వడదెబ్బ తగిలిన వారికి అవసరమైన ప్రథమ చికిత్స సత్వరమే అందేలా చూడాలని క్షేత్ర స్థాయిలో పని చేసే సిబ్బందికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని ఉపాధి హామీ పనులను ఉదయం పూట నిర్వహించాలని ఉపాధి హామీ పనుల నిర్వహణ సమయంలో కార్మికులకు అవసరమైన ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలన్నారు వేసవిలో ఎండ తీవ్రత దృష్ట్యా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా ప్రచారం కల్పించాలని అత్యవసరం ఉంటేనే ప్రజలు బయటకు రావాలని బయటకు వస్తే అవసరమైన జాగ్రత్తలు పాటించాలని వడ దెబ్బకు గురైన వ్యక్తులకు వెంటనే అవసరమైన ప్రథమ చికిత్స చేసి సమీప ఆసుపత్రికి తీసుకుని వెళ్లాలని సూచించారు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా మాట్లాడుతూ జిల్లాలో ఎండ తీవ్రత పై ప్రజలను అప్రమత్తం చేస్తూ అన్ని ప్రాంతాలలో ఆశ ఏఎన్ఎం ల వద్ద ప్రతీ కార్యాలయాలు ముఖ్య ప్రాంతాలలో ఓఆర్ఎస్ పాకెట్స్ అందుబాటులో ఉంచామని ప్రతీ మండలంలో ప్రత్యేక అధికారులను నియమించామని తెలిపారు ఈసమావేశంలో అదనపు కలెక్టర్లు దివాకర పి రాంబాబు సంభందిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సరీ, ఎవెన్యూ ప్లాంటేషన్ లలో మొక్కలు ఎండిపోకుండా చూడాలి

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.**





ములుగు, ఏప్రిల్ 10, (వుదయం ప్రతినిధి): నర్సరీ, ఎవెన్యూ ప్లాంటేషన్ లలో మొక్కలు ఎండిపోకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో డిఆర్డిఏ పిడి శ్రీనివాస్ కుమార్, ఏ పిడి వెంకటనారాయణ లతో కలసి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఏ పి ఓ, ఈ సి ల తో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని మొక్కలు నాటేందుకు నర్సరీలలో మొక్కల పెంపకం పెద్ద ఎత్తున చేపట్టాలని తెలిపారు. వేసవి ఉష్ణోగ్రతల వల్ల నర్సరీల్లో మొక్కలు చనిపోయే ప్రమాదం ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని నర్సరీలలో జామ, అల్లనేరేడు, అలోవెరా వంటి మొక్కలను పెంచాలని అన్నారు. మొక్కలు పెంపకం పని ప్రదేశాలలో కార్మికులకు తాగునీరు, నిడ టెంట్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఉపాధి హామీ పథకంలో అన్ని మండలాల్లో ఎక్కువ పని దినాలు కల్పించే విధంగా చూడాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా జరిగిన పనులకు లేబర్ పేమెంట్, మెటీరియల్ పేమెంట్ వారంలోగా చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలోని బృహత్ పల్లె ప్రకృతి వనాలలో మొక్కలు చనిపోతే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోజిల్లాలోని ఏపీఓ లు, ఈ సి లు తదితరులు పాల్గొన్నారు.

# పల్లె ప్రకృతి వనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ





ములుగు, ఏప్రిల్ 10, (వుదయం ప్రతినిధి): బుదవారం ములుగు జిల్లా కేంద్రం లోని పల్లె ప్రకృతి వనాన్ని , నర్సరీని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పచ్చదనం పెంచాలనే లక్ష్యంతో ప్రతి గ్రామంలో పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి మండలంలో సుమారు 5 నుంచి 10 ఎకరాల్లో బృహత్ పల్లె ప్రకృతి వనంను ఏర్పాటు చేశాం అని ,వేసవి కాలం దృష్ట్యా మొక్కలకు ఎప్పటికప్పుడు నీరు అందించాలని, వాటి సంరక్షణకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. చుట్టూ ఫెన్సింగ్ పకడ్బందీగా ఉండాలని అన్నారు. నర్సరీ లోని మొక్కలకు సిబ్బంది సమయానికి నీరు అందించాలని అన్నారు. మొక్కల పెంపకం లో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈ ఓ రఘు , ఈ జి ఎస్ సిబ్బంది పాల్గొన్నారు

## సమర్ యాక్షన్ ప్లాన్ పై జిల్లా కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి




మహబూబాబాద్ జిల్లా ఏప్రిల్ 10 వుదయం జిల్లా ప్రతినిధి: బుధవారం నాడు, హైద్రాబాద్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలంగాణా సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో లిప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి, త్రాగు నీరు సరఫరా, పాఠశాలల మరమ్మత్తులు, సమ్మర్ యాక్షన్ ప్లాన్, ధాన్యం కొనుగోళ్ళు, సిఎంఆర్లి తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి తీసుకోవాల్సిన చర్యల,పై దిశ నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో లిఅదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) రెవెన్యూ, లెనిన్ వత్సల్ టోప్పో, డేవిడ్, సంబంధిత అధికారులతోలి కలిసి లిజిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్లి పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించి, జిల్లాలో నీ పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో, త్రాగునీరు అందించే వనరులను గుర్తించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా తాగునీరు సరఫరా చేయాలన్నారు. ధాన్యం కొనుగోళ్ళు కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలని ఇప్పటికే ప్రారంభించిన సెంటర్ల ల్లో ధాన్యం కొనుగోలల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు చర్యలు తీసుకోవాలని, సిఎంఆర్ లక్ష్యాలు పూర్తి చేయాలన్నారు. గుర్తించిన ప్రభుత్వం పాఠశాలల్లో అత్యవసర పనులు వచ్చే విద్యా సంవత్సరం లోపు పూర్తి చేయాలని, ఎండ కాలంలో ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలు అవసరమైన విధంగా ప్రణాళిక ప్రకారం వైద్య ఆరోగ్యశాఖ అందించాలని, సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డిఓ నరసింహారావు, అలివేలు, డిపిఓ హరి ప్రసాద్, జెడ్పీ సీఈవో రమాదేవి, డిసిఓ వెంకటేశ్వర్లు, డిఎస్ఓ రాజేందర్, డిఎఓ అభిమన్యుడు, డిఏంసివిల్ సప్లై కృష్ణవేణి, డివిఏహెచ్ఓ డా. సుధాకర్, డిహెచ్ఎస్ఓ మరియన్న, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారినీ కళావతి భాయి, మిషన్ భగీరథ ఇంట్ర, గ్రిడ్ ఈఈ కృష్ణ రెడ్డి, సురేందర్, మున్సిపల్ కమిషనర్లు నరేష్ రెడ్డి, రవీందర్, శాంత కుమార్, తదితరులు పాల్గొన్నారు..

# రాహుల్ నీ ప్రధాని చేయ్యడమే లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పని చేయాలి





బయ్యారం (వుదయం ప్రతినిధి) ఏప్రిల్ 10: మే 13 న జరిగే పార్లమెంట్ ఎన్నికలో మహబూబాబాద్ పార్లమెంట్ నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్ గెలుపుకొరకు మహ-బాద్ పార్లమెంటు ఎన్నికల ఇంచార్జి రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు మరియు ఇల్లందు శాసన సభ్యులు శ్రీ కోరం కనకయ్య ఆదేశం ప్రకారం ఈరోజు మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మండలం లోనీ గౌరరాం ఉమ్మడి జీపీ లోని గురిమేళ్ల, వినోబానగర్ గౌరరాం ,కోడిపుంజు తండా ల ముఖ్యకార్యకర్తలతో సమావేశమై గడిసిన అసెంబ్లీ ఎన్నికలో ప్రతీకార్యకర్త ఎంతో కష్టపడి పనిచేసారు. ఆ ఎన్నికలో ఏ బూతులో ఏ పార్టీ అభ్యర్థి కీ ఎన్ని ఓట్లు వచ్చాయి. అప్పటి పరిస్థితి లో ప్రజలు పలు రకాలుగా అలోచించి ఎవరికీ నచ్చినట్టుగా ఓటు వేశారని. ఫలితాలు వచ్చిన తరువాత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయడం మరి. ముఖ్యగా ఇల్లందు నుండి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ కోరం కనకయ్య 57వేల మెజారిటీ తో పాటు మొదటి సారి ప్రభుత్వం ఏర్పాటు చేసిన పార్టీ అభ్యర్థి గెలువడం ఇల్లందులో ఇదే మొదటి సారి కావడం. అభివృద్ధి లో వెనుక పడిన మన ప్రాంతాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సంక్షేమ కార్యక్రమలనీ ప్రజల వద్దకు తీసుకవేళ్ళాలని అభివృద్ధి లో ముందువరుసలో ఉంచాలి అంటే ఎమ్మెల్యే తో పాటు ఎంపీ తోడు ఉంటే మనం కోరుకున్న అభివృద్ధినీ వీరి సాధ్యం అవుతుంది కనుక ప్రజలకు పై విషయాలు తెలియజేసి అసెంబ్లీ ఎన్నికలో ఇతర పార్టీలకు వేసిన ఓటర్స్ను కూడా. మన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ చేతి గుర్తు పైన ఓటు వేసేవిదంగా ఓటర్సలను కలిసి ఓటును అభ్యర్థిచాలని నాయకులను కార్యకర్తలను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బయ్యారం మండల కాంగ్రెస్ అద్యక్షుడు శ్రీ కంబాల ముసలయ్య, బయ్యారం సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి ,మాజీ వైస్ ఎంపిపి, మాజీ మండల అధ్యక్షుడు సొసైటీ డైరెక్టర్ వేల్పుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి ముల్కురి వీరరెడ్డి, బయ్యారం మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ శాంతి మెడికల్ స్టోర్ ను ప్రారంభించిన శంభీపూర్ కృష్ణ...



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 10,(వుదయం ప్రతినిధి ),కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మునిసిపాలిటీ 28వ వార్డు చర్చ గాగిల్లాపూర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ శాంతి మెడికల్ స్టోర్, క్లినిక్ ను ముఖ్య అతిథిగా పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన సేవలను అందించి ప్రజల నుండి మన్ననలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి, రంజిత్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మునిసిపల్ వైస్ ప్రెసిడెంట్ శామీర్ పేట రంగయ్య, నాయకులు సతీష్ రెడ్డి, దయాకర్, మోర హరీష్, మధు, సుధాకర్, నిర్వాహకులు ప్రతాప్, మరియు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గాజాలో ఈద్ బంద్

గాజాలో యుద్ధం కారణంగా 33 వేల మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. వీరిలో 70 శాతం మంది మహిళలు, చిన్నారులే. ఐరాస వివరాల ప్రకారం.. దాదాపు 17 లక్షల మంది నిరాశ్రయులయ్యారు. సహజంగా ఈద్ పండుగను చుట్టాలు, స్నేహితులతో కలిసి, ప్రత్యేక ఆహార పదార్థాలను తయారుచేసుకుని ఆనందంగా జరుపుకుంటారు. కానీ ఇప్పుడు యుద్ధం కొనసాగుతుండటంతో పండుగ చేసుకోవడం సాధ్యపడక, పిల్లలు కేవలం గత పండుగ జ్ఞాపకాలను నెమరు వేసుకుంటున్నారు.

# కోరుట్లలో నూతన ఓరవడికి శ్రీకారం...

- 365 రోజులు ఘర్ వాపసి కార్యక్రమం..
- కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరిన బిఆర్ఎస్ నేతలు
- పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి
- ప్రభుత్వ విప్ లు ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు







కోరుట్ల ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ జువ్వాడి భవన్ లో బుధవారం 365 రోజులు ఘర్ వాపసి కార్యక్రమంలో భాగంగా భారత రాష్ట్ర సమితి పార్టీ కి చెందిన పలువురు కౌన్సిలర్లు సింగిల్ విండో చైర్మన్ వివిధ హెూదాల బిఆర్ఎస్ నాయకులు పట్టభద్రుల ఎమ్మెల్సీ నిజామాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి ప్రభుత్వ విప్ లు వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ధర్మపురి నియోజకవర్గ శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ మేరకు వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గం తరలించడానికి సన్నాహాలు చేస్తే అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డికి స్వర్గీయ రత్నాకర్ రావు స్వయంగా ఫోన్ చేసి తరలించకుండా చర్యలు తీసుకున్నారన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో అర్థాంతరంగా నిలిచిపోయిన అభివృద్ధి పనులను పూర్తి చేస్తామన్నారు రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర ఇప్పించే విధంగా చర్యలు చేపడతామన్నారు గతంలో ఇచ్చిన మద్దతు ధర 450 నుండి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో మూడు రెట్లు పెరిగింది అన్నారు వచ్చే ఖరీఫ్ సీజన్లో రైతులకు వరి ధాన్యానికి 500 బోనస్ ఇస్తామన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత రవాణా సౌకర్యంతో మహిళల ఉన్నత విద్యను ప్రోత్సహిస్తున్నామన్నారు బిజెపికి చిత్తశుద్ధి ఉంటే రైతాంగానికి రుణమాఫీ ప్రకటించాలన్నారు రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తమను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఎవరికి ఏ పాద వచ్చినా నేనున్నానంటూ జీవన్ రెడ్డి ప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు స్వర్గీయ రత్నాకర్ రావు జీవన్ రెడ్డిలతో తాను చదువుకున్న రోజుల్లో అనుబంధం ఉందని దేవస్థాన చైర్మన్గా గత అసెంబ్లీ ఎన్నికల్లో తన గెలుపుకు వారు ఎంతో కృషి చేశారన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమల్లో పలు హామీలను అమలు చేస్తూ మిగిలిన హామీలను అమలుకు కాంగ్రెస్ పార్టీ పాటుపడి ఉందన్నారు కోరుట్ల జగిత్యాల నియోజకవర్గాల్లో రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో జీవన్ రెడ్డికి లక్ష మెజార్టీ ఇవ్వాలని ఆ దిశగా ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త నాయకులు కృషి చేయాలని కోరారు పనిచేసే తత్వం ఉన్నవారికే పట్టం కట్టాలని బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల పోటీలో వెనుకబడిందన్నారు పార్టీ చేస్తున్న అరాచకాలను దృష్టిలో పెట్టుకొని పార్టీ నుండి చాలామంది నాయకులు ఎమ్మెల్యేలు బయటకు వస్తున్నారు వందరోజుల్లో షుగర్ చాక్టరిని తెప్పిస్తామని గత ప్రభుత్వం హామీ ఇచ్చి ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఆమెని మరిచిందన్నారు కదా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన అరవింద్ వ్యక్తిత్వాన్ని ఆ పార్టీ నాయకులు దేశిస్తున్నారన్నారు జన్ధన్ ద్వారా ప్రతి ఒక్క పేదవారి ఖాతాలో డబ్బులు వేస్తామన్న బిజెపి ప్రభుత్వం ఇంకా ఎందుకు వేయలేదని ప్రశ్నించారు 10 సంవత్సరాల తర్వాత ప్రజలు మార్పు కోరుతారు కాబట్టి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తుందని దిమా వ్యక్తం చేశారు అనంతరం అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ పార్టీలోకి కొత్త వాళ్లు వచ్చిన పాత వాళ్లకు ఇచ్చే గౌరవం అలాగే ఉంటుందని తెలిపారు కేంద్రంలో 10 సంవత్సరాలు బిజెపి అధికారంలో ఉంది కానీ పసుపు బోర్డు ఏర్పాటుకు కృషి చేయలేదని ఎంపీగా నియోజకవర్గ ప్రజలకు చేసిన మేలు ఏంటో అరవింద్ చెప్పాలని అన్నారు దేవాదాయ శాఖ మంత్రిగా రత్నాకరం ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారని దేవుళ్ళ పేర్లు చెప్పి ఓట్లు అడగడం ఏంటని ప్రశ్నించారు జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంటు అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన జీవన్ రెడ్డిని గెలిపిస్తే ఇక్కడి రైతులకు ఎంతో మేలు జరుగుతుందని కావున జీవన్ రెడ్డిని ప్రశ్నించే గొంతుకను పార్లమెంటుకు పంపే విధంగా కార్యకర్తలు ప్రజలు కృషి చేయాలని కోరారు అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కోరుట్ల నియోజకవర్గంలో పొలాలు పోయాయని మాట్లాడడం విడ్డూరంగా ఉందని నిజంగా మీకు దమ్ము ధైర్యం ఉంటే ఎక్కడ ఎండిపోయాయో చూపించాలని సవాల్ విసిరారు లేనిపోని అపోహలు సృష్టించి ప్రజలను మభ్యపెట్టే విధంగా మాట్లాడడం సరికాదని నిజంగా ప్రజలపై చిత్తశుద్ధి ఉంటే అభివృద్ధి చేసి చూపించాలని కోరారు రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి జీవన్ రెడ్డిని గెలిపించి కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధితో పాటు రైతులు ప్రజల సమస్యలు తెలిసిన వ్యక్తిగా ఆయనను గెలిపిస్తే మేలు జరుగుతుందని కావున అలాంటి వ్యక్తిని గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజాం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మచ్చ కవిత నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి కిసాన్ సేల్ జిల్లా అధ్యక్షులు జలపతి రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు చేదలు సత్యనారాయణ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నయీమ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల గంగాధర్ మ్యాకల నర్సయ్య పెంబేరి సత్యనారాయణ చెత్తపల్లి రంజిత్ వాసం అజయ్ కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలతో పాటు నూతనంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన కౌన్సిలర్లు పుప్పాల ఉమాదేవి ప్రభాకర్ గుండోజి శ్రీనివాస్ గంధం గంగాధర్ సింగిల్ విండో చైర్మన్ ఎలిశెట్టి భూమారెడ్డి మాజీ కౌన్సిలర్లు చింతకింది రాంప్రసాద్ శ్రీపాద చారి బర్ల ప్రభాకర్ వెంకటేశ్వర దేవాలయ మాజీ డైరెక్టర్ ఎతిరాజం నర్సయ్య సింగిల్ విండో డైరెక్టర్లు పాతర్ల సత్యనారాయణ పిట్టల నరేష్ ఓలపు రాజేష్ గడేల విజయ్ రాజారెడ్డి రాజం అల్లం లక్ష్మీ రాజమురళి రాములు ఎర్రగొండ మల్లయ్య పెంటయ్య గంగుల తిమ్మయ్య దండవుల కొమురయ్య కొమరె జలపతి పాలెపు రాజ్యం దండవుల రాజం చిలువేరి అర్జున్ దబ్బాక సాయిలు భూమా గౌడ్ గుడ్ల శ్రీను గుంజ చిన్నయ్య తాళ్లపల్లి శ్రీనివాస్ తాళ్లపల్లి సాంబయ్య సుతారి రాకేష్ మామిడి నరసయ్య గోనిరాజు అంగిడి ఎల్లయ్య పోతుగంటి నాగమణి నీరడి లలిత ఆదేపు వెంకటి జువ్వ ప్రకాష్ ఉండే నర్సయ్య బోదాస రాజం చిన్నయ్య వేముల నడిపి గంగారం అంజయ్య గంగరాజం చిన్న గంగారం సాయిలు రఘు ఎర్ర సాయిలు బత్తుల చిన్నయ్య గౌడుగు గంగాధర్ గౌడుగు కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ శుభాకాంక్షలు

- డోర్నకల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు ఖాదర్ బాబా.



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ / వుదయం ప్రతినిధి డోర్నకల్ రంజాన్ (ఈద్ ఉల్ ఫితర్) పండుగను గురువారం జరుపుకోనున్న సందర్భంగా డోర్నకల్ పట్టణ ప్రజలకు రాష్ట్రంలోని ముస్లింలందరికీ శుభాకాంక్షలు తెలిపిన డోర్నకల్ పట్టణ కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షులు ఖాదర్ బాబా, తెలిపారు నెల రోజులు ఎంతో నిష్ఠ తో ఉపవాసాలు...ఆకలిదప్పుల విలువ తెలుసుకొని.. పవిత్రంగా జరుపుకునే ఈద్ ఇదని పేర్కొన్నారు. సహనం, త్యాగం, జాలి, దయ, సేవాగుణాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలనే దృఢ సంకల్పంతో..పిల్లలు, యువతకు దిశా నిర్దేశం చేసిన మాసం ఇదని తెలిపారు. మహమ్మద్ ప్రవక్త (స) ఆదేశానుసారం.. అనాది నుంచి నేటి వరకు ఫిత్రా పేరిట ఆహారం, వస్త్రాలు, నగదు రూపంలో పేదలకు సాయం చేస్తూ వస్తోన్న సంప్రదాయం ఎంతో గొప్పదని ఖాదర్ బాబా,అభివర్ణించారు. అంతటా ఈద్గాలు, మసీదులలో ప్రత్యేక ప్రార్థనల నడుమ రంజాన్ పండుగను సంబరంగా జరుపుకోవాలని, ఈద్ ముబారక్ ఆత్మీయ శుభాకాంక్షలతో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

# ముస్లిం సోదరసోదరీమణులకు రంజాన్ పర్వదినం హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన మేయర్ జక్క వెంకట్ రెడ్డి

మేడిపల్లి వుదయం ప్రతినిధి ఏప్రిల్ 10: రంజాన్ పర్వదినం (ఈద్ ఉల్ ఫితర్) సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ముస్లిం సోదరసోదరీమణులకు మేయర్ జక్క. వెంకట్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పవిత్ర రంజాన్ ఉపవాస దీక్షల మాసం క్రమశిక్షణ, ఆధ్యాత్మిక చింతన, దాతృత్వం,ప్రేమ,క్షమ,దయ,ఉపకారం, సోదరభావం,ఐక్యతను పెంపొందిస్తుందని పేర్కొన్నారు.పవిత్ర ఖురాన్ అవతరించిన మాసంలో ముస్లింలు ఉపవాసాలు ఉంటూ ఆధ్యాత్మిక చింతనతో ప్రత్యేక ప్రార్థనలు, దానధర్మాలు చేస్తుంటారన్నారు.తెలంగాణ సమాజం “గంగా, జామునా తహజీబ్” మత సామరస్యానికి ప్రతీక అన్నారు. ముస్లింలు తమ ఉపవాస దీక్షలు విరమించి భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి రంజాన్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



# రాజ్యాంగాన్ని మార్చే కుట్ర జరుగుతోంది

- దేశములో ఉన్న మేధావులు పెదవి విప్పాలి
- త్యాగాల కుటుంబం రాహుల్ గాంధీ కుటుంబం
- రాహుల్ గాంధీ ని ప్రధాన మంత్రి చెయ్యడమే మన లక్ష్యం
- కాంగ్రెస్ పార్టీమహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ని భారీ మెజార్టీ తో గెలిపించాలి
- రాష్ట్రం లో మాదిరిగానే కేంద్రములో ప్రజలు మార్పు కోరుకుంటున్నారు
- 2022 వరకు దేశములో ఉన్న పేదలందరికీ ఇల్లు కట్టిస్తామని గత ఎన్నికల్లో బిజెపి చెప్పి మాట తప్పింది
- ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద ఎక్కడ ఇల్లు కట్టించారో భాజపా నేతలు చెప్పాలి
- అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే 6 గ్యారంటీ లు అమలు చేశాం
- బిఆర్ఎస్ 10 యేండ్ల పాలనలో రాష్ట్రాన్ని లూటీ చేశారు
- మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్





మంగపేట, ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి): బుధవారంరోజు ములుగు నియోజకవర్గ మంగపేట మండలంలో మరియు ఏటూరు నాగారం మండలంలో ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క మరియు మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ .ఈ సందర్భంగా మాట్లాడుతూ ... దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏళ్ల తర్వాత రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ద్వితీయ శ్రేణి పౌరులుగా బతికే పరిస్థితులు ఏర్పడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో అల్లర్లు, ఘర్షణలు జరిగితే పాలకులు అణచివేసేవారని.. కానీ పాలకులుగా ఉన్నవారే ఘర్షణలకుకారణమవుతున్నారంటూ మణిపూర్ గుజరాత్ ఘటనల్ని ఉదహరించారు ఇది దేశ శ్రేయస్సుకు మంచిది కాదని బీజేపీకి దేశ ప్రయోజనాల కంటే.. సొంత ప్రయోజనాలే ముఖ్యమని ఆరోపించారు. బీజేపీ పాలనలో.. దేశం తిరోగమనం బాట పట్టిందన్నారు రాహుల్ గాంధీ కావాలనుకుంటే యూపీఏ పదేళ్ల కాలంలోనే ప్రధానమంత్రి అయ్యేవారని, కానీ ఏనాడూ ఆయన పదవిని ప్రేమించలేదని మంత్రి సీతక్క అన్నారు. ప్రజలను ప్రేమించడం, ప్రజలందరిని కలిపి ఉంచడమే రాహుల్ గాంధీ గారి లక్ష్యమన్నారు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటిలను పక్క అమలు చేస్తామని స్పష్టం చేశారు. నిరుపేదలను గుర్తించి ఇల్లు రూ.5 లక్షల తో కట్టిస్తామని, ఇప్పటికే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, 10 లక్షల ఆరోగ్య శ్రీ పథకం అమలు చేశామని, ఇంకా 4 గ్యారంటిలు త్వరలోనే అమలు చేయబోతున్నామని మంత్రి సీతక్క అన్నారు. కెసిఆర్ 10 యేండ్ల పాలనలో ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన ఘనత బి ఆర్ ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. మాది ప్రజా ప్రభుత్వం.. ప్రజా సంక్షేమం కోసం పనే చేసే ప్రభుత్వం అని, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లో ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్తున్నామని మంత్రి వర్యులు సీతక్క గారు అన్నారు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గారిని భారీ మెజార్టీ తో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్,ఎన్నికల ఇంచార్జీలు కుచన రవళి రెడ్డి డాక్టర్ పులి అనీల్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# పార్లమెంట్ అభ్యర్థి సురేష్ శెట్కారేణి భారీమేజారిటీ తో గెలిపించాలి...



(వుదయం ప్రతినిది): కామారెడ్డి జిల్లా బిచ్కుంద జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగ బిచ్కుంద మండలం కేంద్రంలో బండాయప్ప ఫంక్షన్ హాల్ లో జుక్కల్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు శ్రీ దామోదర రాజనర్సింహా ఏఐసీసీ ఇంచార్జి సెక్రటరీ విష్ణునాథ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.. ఈ సమావేశంలో జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షేట్కార్ నారాయణ్ ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవ్ రెడ్డి జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ తెలంగాణ ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు ఉజ్వల్ రెడ్డి మరియు జుక్కల్ నియోజకవర్గం ముఖ్య నాయకులు,కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# విప్రో కొత్త సీఈఓ ఏం చేస్తారో?



విప్రో కొత్త సీఈఓ శ్రీనివాస్ పల్లియాకు కంపెనీలో సవాళ్లు స్వాగతం పలుకుతున్నాయి. కంపెనీ ఆర్థిక గణాంకాలను పుంజుకునేలా చేయడంతో పాటు..కీలక బాధ్యతల్లోని నిపుణులను అట్టేపెట్టి ఉంచుకోవడమూ చేయాల్సి ఉంది. బలహీన అంతర్జాతీయ సంకేతాలు, వాటాదార్ల అసంతృప్తులకూ ఎదురొడ్డాల్సి ఉంది. సీఈఓగా వ్యవహరించిన థియరీ డెలాపోర్ట్ శనివారం చేసిన రాజీనామాతో, ఈ ఐటీ సంస్థలో కార్యకలాపాలు– నాయకత్వ సమస్యలు తీరవని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇతర ఐటీ కంపెనీల స్థాయిలో పనితీరు, ఫలితాల విషయంలో విప్రో రాణించడం లేదన్నది వారి అభిప్రాయం.విప్రోలో 21 ఏళ్ల పాటు పనిచేసిన జతిన్ దలాల్ సీఎఫ్ఓ హెూదాలో రాజీనామా చేశారు. సీజీఓ స్టెఫానీ ట్రాట్మాన్, సీఓఓ సంజీవ్ సింగ్, ఇండియా హెడ్ సత్య ఈశ్వరన్ వంటి వారూ సంస్థ నుంచి బయటకెళ్లారు. ఈ పదవులకు సమర్థులను ఎంపిక చేసి, పూడ్చడం సవాలుతో కూడుకున్నపనే. వేగంగా స్పందిస్తేనే..: విప్రో కొత్త సీఈఓ శ్రీనివాస్ తన ప్రణాళికలను వేగంగా నిర్ణయించుకుని, అమలు చేయాల్సి ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. కంపెనీకి కొత్తగా దిశానిర్దేశం చేయాల్సి ఉందంటున్నారు. కంపెనీ సరైన వ్యక్తి చేతిలో ఉందని కీలక వాటాదార్లు విశ్వసించేలా చేయాలి. అంతర్జాతీయ వ్యాపార వాతావరణం స్తబ్దుగా కనిపిస్తున్నందున.. త్వరితంగా, వేగంగా కంపెనీ పుంజుకునేందుకు అవసరమయ్యే చర్యలపై దృష్టి సారించాల్సి ఉంటుంది. సానుకూలతలున్నాయ్: శ్రీనివాస్కు ఉన్న అతిపెద్ద సానుకూలత ఏమిటంటే.. ఆయన విప్రోలోని వ్యక్తి కావడం. అందువల్ల వీలైనంత త్వరగా అందరూ ఆయన్ని అంగీకరించేందుకు వీలుంటుంది. అదే తన సానుకూలత అని శ్రీనివాస్ పేర్కొంటున్నారు.

# పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ ఎండీ రాజీనామా



న్యూఢిల్లీ: పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ లిమిటెడ్ (పీపీబీఎల్) ఎండీ, సీఈఓ పదవుల నుంచి సురీందర్ చావ్లా తప్పుకున్నారని పేరెంట్ కంపెనీ వన్ 97 కమ్యూనికేషన్స్ ప్రకటించింది. ఆయన రాజీనామా ఈ ఏడాది జూన్ 26 నుంచి అమల్లోకి వస్తుందని కంపెనీ ప్రకటనలో పేర్కొంది. గత ఏడాది జనవరి 9న చావ్లా పీపీబీఎల్లో చేరారు. ఆయన సోమవారం సాయంత్రం రాజీనామా ఇచ్చారని, వ్యక్తిగత విషయాలే ఇందుకు కారణమని తెలిపింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో విజయ్ శేఖర్ శర్మ కూడా పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ చైర్మన్ పదవి నుంచి వైదొలిగారు. ఆర్?బీఐ ఆంక్షల కారణంగా ఇబ్బంది పడిన కంపెనీ తన బోర్డులో మార్పులు చేసింది. మాజీ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఛైర్మన్ శ్రీనివాసన్ శ్రీధర్, రిటైర్డ్ ఐఏఎస్? అధికారి దేవేంద్రనాథ్ సారంగి, బ్యాంక్ ఆఫ్ బరోడా మాజీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ల నియామకంతో బ్యాంక్ తన బోర్డు ఆఫ్ డైరెక్టర్లను పునర్నిర్మించింది.

అశోక్ కుమార్ గార్గ్, రిటైర్డ్ ఐఏఎస్? రజనీ సేఖ్రీ సిబల్ ఇటీవల ఇండిపెండెంట్ డైరెక్టర్లుగా చేరారని పేటీఎం ఎక్స్ఛేంజ్ ఫైలింగ్లో తెలిపింది.